# మార్క్సే నా టీచరు!

నా ప్రయత్నం, మార్క్స్ నించి నేర్చుకున్నవి చెప్పాలని.

[ వ్యాసాల సంపుటం ]



రంగనాయకమ్మ

# విషయ సూచిక

## ముందు మాట


1. కొత్త పుస్తకం చదివి!.................................... 6
2. గర్భాల్ని అద్దెల కోసం
కొనే-అమ్మే మహిళామణులు!..................... 40
3. అంబేద్కరిస్టుల భ్రమలు! ........................... 59
4. పరిష్కారం పట్టని వాదాలు! ........................ 65
5. 'కుల నిర్మూలన' ఎలా సాధ్యమో చెప్పండి!
అలాగే చేసుకుందాం! ................................. 71
6. మార్క్సే నా టీచరు! .................................... 85
7. బహుజన బూర్జువా రాజ్యాధికారం వల్ల
పేదరికాల-కుల విధానాల విముక్తి కల్ల!...... 94
8. దారి చూపని "ధర్మాగ్రహం!" ...................... 103
9. 'స్త్రీ స్వేచ్ఛ' అంటే? ......................................... 128
10. ఆటలా ఇవి? ధన రాసుల చౌర్యాలు గానీ!. 131
11. అందాల కోసం, మాస్ హిస్టీరియా!............. 143
12. యుద్ధాలు, తమ దేశ ప్రభుత్వంమీదే చెయ్యాలి! 152
13. "విశాలాక్షి" మాస పత్రికకి ఉత్తరం!............ 154
14. మాకు తెలిసింది, కానీ... ............................ 155
15. విమర్శ, దాడి అవుతుందా? ........................ 157
16. తెలుగు అక్షర మాల ని సంస్కరించాలి!........ 159
17. బాల సరస్వతీ, లతా!
ఆ మధుర కంఠాలు నాకు ప్రియం!........... 170


*

# 1. కొత్త పుస్తకం చదివి!

"ప్రజా సేవలో తరిమెల నాగి రెడ్డి" పేరుతో ఈ మధ్య కొత్తగా వచ్చిన పుస్తకం చదవక ముందు కూడా నాకు ఈ నాగిరెడ్డి గారి గురించి తెలుసు గానీ, అది చాలా తక్కువ. ఈ కొత్త పుస్తకం, ఆయన గురించి ఎక్కువ వివరాలు ఇచ్చింది.

నేను, మొదటి ముద్రణే చదివాను. ఈ పుస్తకం చదువుతున్నప్పుడు, "ఈ విప్లవకారుణ్ణి కలవడానికీ, మాట్లాడడానికీ, అవకాశం వుండి కూడా దాని కోసం నేనెప్పుడూ ప్రయత్నించలేదే!" అని, ఒక విచారం ప్రారంభమైంది.

నేను కమ్యూనిస్టు ఆలోచనా విధానంలోకి ప్రారంభమైనది, 1973 చివరిలో. ఈ నాగిరెడ్డి గారు పోయినది, 1976 మధ్యలో. ప్రయత్నిస్తే, నాగిరెడ్డి గారిని కలవడానికి, 73కీ 76కీ మధ్య, నాకు తగిన కాలం తప్పకుండా దొరికేది. కానీ, ఆ కాలంలో నాకీ అభిప్రాయం లేదు. కారణం, అప్పుడు ఆయన్ని గురించి తెలిసింది చాలా తక్కువ. ఆయన, ప్రభుత్వ అసెంబ్లీలనీ, పార్లమెంట్లనీ, **"బాతాఖానీ షాపులు"** అంటూ రాసిన వ్యాసాన్ని చదివింది కూడా ఆయన వున్న కాలంలో కాదు. అందుకే, ఆయన జీవించి వుండగా ఆయన్ని కలవాలనే ఆసక్తి రాలేదు. ఆ తప్పు, అలా జరిగింది.

కమ్యూనిస్టు పుస్తకాలు చదవడం మొదలైనప్పుడు, నా దృష్టి అంతా ఆ సిద్ధాంతం మీదే గానీ, ఏ కమ్యూనిస్టు వ్యక్తి మీదా లేదు. అయినప్పటికీ, ఒక కమ్యూనిస్టు పార్టీతో కొంత పరిచయంగా వున్నది, ఈ నాగిరెడ్డి పార్టీ తోనే. కానీ, ఆ వ్యక్తి తెలిసి కాదు. ఆయన్ని చూసి కాదు. ఆ ఆసక్తి అప్పుడు లేదు.

"తక్షణ కార్యక్రమం", "భారత విప్లవ కారులలో అతివాద ధోరణి" వంటి ఆ పార్టీ పుస్తకాలు చదువుతూ ఆ కార్యకర్తలతో పరిచయం వుండేది.

నాగిరెడ్డి గారి మీద ఇప్పుడు వచ్చిన ఈ కొత్త పుస్తకం చదువుతూ వున్నప్పుడూ, చదవడం పూర్తి అయినప్పుడూ, నాకు కలిగిన అభిప్రాయం, ఈ నాగిరెడ్డి గనక అంత చిన్న వయసులో పోకుండా, కనీసం 80 సంవత్సరాల వయసు నిండే వరకూ అయినా ఆరోగ్యంగా జీవించి వుంటే, ఆయన నాయకత్వాన నడిచే పార్టీ, ఎక్కువ మంది ప్రజల్ని సమీకరిస్తూ, వర్గ పోరాట క్రమంలో చాలా అభివృద్ధి చెందుతూ వుండేది - అని!

# 2. గర్భాల్ని అద్దెల కోసం కొనే - అమ్మే మహిళామణులు!

కొనే వాళ్ళు వుంటేనే, అమ్మే వాళ్ళు వుంటారు. అమ్మే వాళ్ళు లేకపోతే, కొనే వాళ్ళు వుండరు.

అయితే, "మొదట ప్రారంభ మయ్యే పని" ఏది? అమ్మడమా, కొనడమా? అమ్మేదా, కొనేదా? బతకడానికి నిజంగా కావలిసిన సహజ అవసరాల కోసం అయితే, "కొనడమే" మొదటిది. ఆ అవ సరం తీరడానికే, అమ్మే వాళ్ళు తయారవుతారు. అమ్మకాలు పుట్టు కొచ్చి, అవసరాల్ని తీరుస్తాయి.

కానీ, "వ్యాపార లాభాల్ని సంపాదించే" దోపిడీ విధానం తలె త్తితే, అదే పెరుగుతూ వుంటే, బతక డానికి ఏ మాత్రమూ అక్కరలేని కుత్రిమ అవసరాలెన్నో పుట్టుకొస్తూ వుంటాయి. దోపిడీ విధానాన్ని అడ్డుకుని ఆపకపోతే, తప్పుడు అవ సరాలు పెరిగిపోతూనే వుంటాయి. ఈ వింత దారిలో, "అమ్మడమే" మొదటిది అవుతుంది. షోకు షోకైన సరుకుల అవసరాలు మొదలై, అమ్మకాలుగా నిలబడి కనపడుతూ వుంటే, వాటిని కొనడాలు కూడా మొదలవుతాయి. కానీ ఈ వింత దారిలో కూడా, "కొనడమే" మొదటిది అయ్యే వింత వింత చర్యలు కూడా వుంటాయి! ఈ సహజ అవసరాలు కాని కొనడాల్ని బట్టే అమ్మకాలు పుట్టుకొస్తాయి. ఈ అమ్మకం, అత్యవసరంగా కనపడు తుంది.

స్త్రీల గర్భాల్ని తాత్కాలికంగా కొనే వాళ్ళు ప్రారంభం అవబట్టే, వాటిని అమ్మే వాళ్ళు కూడా ప్రారంభం అవుతున్నారు! ఈ కొన డాలూ - అమ్మడాలూ, సహజ అవ సరాలుగా కనపడతాయి. ఇవన్నీ తల్ల కిందుల వ్యవహారాలే!

ఇప్పటి వరకూ తెలిసిన సమా చారం ప్రకారం, పరాయి స్త్రీల గర్భాల్ని కొనే వాళ్ళు, ధనిక స్త్రీ మణులూ; వాటిని అమ్మే వాళ్ళు, పేద స్త్రీ మణులూనూ!

"వ్యభిచారం" పేరుతో, పేద స్త్రీల రహస్య అంగాల్ని అన్ని వర్గాల పురుషులూ 'కొనే - అమ్మే' వ్యాపారం అయితే, వందల - వేల సంవత్సరాల నించీ ఈ నాటికీ సాగుతూనే వుంది. తిండికి లేని పేద స్త్రీలకు వ్యభిచార నీచ

# 3. అంబేద్కరిస్టుల భ్రమలు!

"అంబేద్కరు తాత్వికుడు కాదా?" పేరుతో (2015, డిసెంబరు 5న, ఆంధ్రజ్యోతి) జి.లక్ష్మీనరసయ్య గారు రాసిన వ్యాసంలో వున్న ప్రతీ అంశమూ ప్రశ్నించదగ్గదే. కానీ, ఇక్కడ **'అంబేద్కర్ తాత్వికత'** గురించే నేను చర్చించదలిచాను.

అంబేద్కర్ రాసిన "కమ్యూనిస్టుల భ్రమ" అనే వ్యాసంలో, అంబేద్కర్ తాత్వికత కనపడుతుందని అంటారు వ్యాసకర్త. [ఆ వ్యాసానికి పూర్తి పేరు వ్యాసకర్త ఇవ్వలేదు. ఆ పూర్తి పేరు: "కమ్యూనిస్టుల భ్రమా, అస్పృశ్యవర్గ కర్తవ్యమూ" అని.]

సమాజానికి వుండే **'పునాదీ - ఉపరితలమూ'** అనే అంశాల గురించి వుండే మార్క్సిస్టు అవగాహనని అంబేద్కర్ వ్యతిరేకిస్తాడు.

మార్క్స్ తత్వానికీ, అంబేద్కరు తత్వానికీ, తేడా వుందా లేదా; వుంటే, ఆ తేడా ఏమిటి? - అని చూడడమే ఇక్కడ అసలు విషయం.

మొత్తం మానవ సమాజం గురించి మార్క్సు చెప్పేది ఏమిటి? - సమాజానికి పునాదీ, ఉపరితలమూ - అనే అంశాలు రెండూ ఉంటాయి. పునాదికి ఏ స్వభావం ఉంటుందో, ఆ స్వభావం తోనే ఉపరితల రంగాలన్నీ ఏర్పడతాయి.

మానవ సమాజానికి పునాది, శ్రమ సంబంధాలతో ఏర్పడే ఉత్పత్తి సంబంధాలే. మానవులందరూ శ్రమలు చేసే విధానం వుంటే, అది ఉత్పత్తి సంబంధాల్లో సమానత్వం. లేదా, కొందరు మానవులు శ్రమలు చెయ్యకుండా ఇతరుల శ్రమల ద్వారా జీవిస్తూ వుంటే, ఆ 'శ్రమ దోపిడీ', ఉత్పత్తి సంబంధాల్లో అసమానత్వం.

ఈ నాటి సమాజం, బానిసత్వాల ప్రారంభాల నాటి నించీ, 'యజమానీ శ్రామిక సంబంధాలు' గా, పునాదిలో అసమానత్వం తోనే సాగుతూ వుంది. సమాజంలో వున్న పరిపాలనలూ, రాజకీయాలూ, చట్టాలూ, విద్యలూ, మతాలూ, కళలూ, సంస్కృతులూ వంటి ఉపరితల రంగాలన్నీ కూడా అసమానత్వాల తోనే ఏర్పడి సాగుతున్నాయి.

ఉత్పత్తి సంబంధాల పునాదిలో శ్రమ దోపిడీ వున్నప్పుడు, ఆ సమాజంలో చట్టాలు ఎలా వుంటా

# 4. పరిష్కారం పట్టని వాదాలు!

"వైదిక మార్క్సిజం" పేరుతో (ఆంధ్రజ్యోతి, 31-12-2015) బొర్రా గోవర్ధన్‌గారు రాసిన వ్యాసంలో సారాంశం: 'అంబేద్కర్ మీదా, బౌద్ధం మీదా, రంగనాయకమ్మ విపరీత ధోరణి చూపిస్తోంది' అని! 'ఆమె చెప్పే మార్క్సిజం, మేం చెప్పేదే ఒప్పు - అని వేదాలు చెప్పే లాంటిది' అని కూడా!

ఈ వ్యాసకర్త వాదనలు ఇలా సాగాయి:

**1)** పునాదీ - ఉపరితలాల పోలికని ఒక కట్టడం లాగ చూడడం గాక, పునాదిని 'మౌలిక అంశం' గానూ, ఉపరి తలాన్ని మూలం నించి ఏర్పడే 'ఫలితం' గానూ, చూడాలని నేను చెప్పినది, ఈ వ్యాస కర్తకి 'విపరీత ధోరణి'గా కనపడింది. పునాదికీ - ఉపరి తలానికీ మధ్య, పరస్పర చర్యలూ, ప్రతి చర్యలూ ఉంటాయని మార్క్సు ఎంగెల్సులు చెప్పిన దాన్ని నేను మరిచిపోయా నన్నారు. ఆ రంగాల మధ్య ఎన్ని పరస్పర చర్యలు జరుగుతూ వున్నా, అంతిమంగా పునాది శక్తే నిర్ణ యాత్మక శక్తిగా వుంటుందనీ; అటు వంటి శక్తి వల్లనే అది పునాది అవు తుందనీ; ఆ మార్క్సు ఎంగెల్సులే చెప్పిన దాన్ని ఈ వ్యాస కర్తే మరిచి పోయారు. మార్క్సు ఎంగెల్సుల పేర్లు ఎత్తి, వాళ్ళు చెప్పిన పునాదీ - ఉపరితలాల చర్యల్ని ప్రస్తావించే వాళ్ళు, ఆ చర్యల్ని, సిద్ధాంత వేత్తలు చెప్పినట్టే తీసుకోవాలా, లేదా?

**2)** 'రష్యా చైనాల్లో పునాది మారింది కదా? అక్కడ మాత్రం ఏం జరిగింది?' అన్నారు వ్యాసకర్త.

**నా జవాబు:** క్లుప్తంగా చెప్పు కుంటే, రష్యా చైనాల్లో, పునాదిలో ప్రధానమైన మార్పులేవీ జరగలేదు. భూస్వామి నించి భూమిని తీసి వేసినా, ఆ భూస్వామిని మేనేజర్ గానో, డైరెక్టర్ గానో చేసి, అత్యల్ప శ్రమకి అత్యధిక సౌకర్యాలతో గౌరవిస్తే, అది పునాది స్వభావం మారడం కాదు. రష్యాలో, 30 ఏళ్ళ సోషలిస్టు పరిపాలనలో కూడా శ్రామి కుల పనికి పీస్ వేజ్ విధానం తీసి వేసి, టైమ్ వేజ్ విధానం స్థిరపరచ లేక పోయారు! చైనాలో సాంస్కృతిక విప్లవ కాలంలో, 16 అంశాల కార్య క్రమంలో, ఆ ఉద్యమాల్లో చివరికి, **'పునాది మారనే లేదా'** అని, ఆ ఉద్యమ కారులే సందేహించవలసి వచ్చింది. ఆ దేశాల్లో, పునాదులు సవ్యంగా మారక పోవడానికి

# 5. 'కుల నిర్మూలన' ఎలా సాధ్యమో చెప్పండి! అలాగే చేసుకుందాం!

'కుల నిర్మూలన'కు మార్గం, కులాంతర వివాహాలే! ఆ రకంగా, కులాంతర కుటుంబాలు ఏర్పడుతూ, ఏ కులాలూ లేని తరాలతో కొంత కాలానికి కుల విధానం లేకుండా పోతుంది!

అంబేద్కర్ చెప్పింది కూడా, కులాంతర వివాహాలే. అంబేద్కర్ చెప్పక ముందూ, చెప్పిన తర్వాతా కూడా, కుల నిర్మూలనకు మార్గం అదే!

కులాంతర వివాహాలు జరగాలని చెప్పేవారూ, అవి జరగాలని ఆశించేవారూ, అవి జరగాలని చెపుతారే గానీ, అవి జరగడం ఎలా సాధ్యమో, ఆ మార్గం ఏమిటో అది మాత్రం చెప్పరు; చెప్పలేరు. ఆ కులాంతర వివాహాలు జరిగే మార్గాన్ని అంబేద్కరూ చెప్పలేదు; ఇతర కులాల నాయకులూ చెప్పలేదు!

అసలు, 'కుల విధానం' అనేది, చిన్న కులాల సమస్యే కాదు, అది పెద్ద కులాలకు కూడా సమస్యే! ఒక పెద్ద కులం యువతి, ఒక చిన్న కులం యువకుణ్ణి ఇష్టపడితే, ఆమె ఇంటి పెద్దలు ఆమెని వ్యతిరేకించి, ఆమె తన అభిప్రాయాన్ని మార్చుకోలేదని, ఆమెని చంపి పడేశారని ఒక వార్త! ఇటువంటి వార్తలు ఎన్నో! ఈ నిజాలు, పెద్ద కులాల యువతులకూ, యువకులకూ కూడా సమస్యలు కావా? కుల విధానంలో పెద్ద కులాల వారైనా, వాళ్ళకి ఇష్టమైన కులాంతర వివాహాలు వాళ్ళు చేసుకోగలుగుతున్నారా? కుల విధానమే లేకపోతే, పెద్ద కులాల యువతీ యువకులకు కూడా ఆ సమస్య వుండదు కదా? 'కులాలు'గా చూస్తే, అది అన్ని కులాలకూ అనేక సమస్యల్ని తెస్తుంది. చిన్నా-పెద్దా కులాల సమస్యల్లో, చిన్న కులాల సమస్యలు కొన్ని తీవ్రమైనవే అయినా, కుల నిర్మూలనకు మార్గం అయిన కులాంతర వివాహాల విషయంలో మాత్రం, అన్ని కులాలకూ అది ఒకే సమస్య!

ఆరేళ్ళ కిందట (2010 మే లో) 'ప్రజాస్వామ్య రచయిత్రుల సంఘం' మీటింగుకి నేను, ఈ వూళ్ళోనే, వెళ్ళినప్పుడు, అక్కడ

# 8. దారి చూపని "ధర్మాగ్రహం!"

"దళితుల్నెవ్వరూ చంపలేదా?" అన్న పుస్తకం చదివాను. [ఈ సంవత్సరం ఆగస్టు లోనే వచ్చిన 2 వ ముద్రణని చదివాను. డెమ్మీ సైజులో 80 పేజీల పుస్తకం. రచయిత్రి -

మీనా కందసామి.]

ఒక మనిషి మీద హత్య జరిగిందంటే, ఎవరో చంపారని అర్థమా, ఎవరూ చంపకుండానే హత్య, దానికదే జరిగిందని అర్థమా? ఆ హత్యలు ఒక్కరినో, ఇద్దరినో, కాదు! ఒకే సమయంలో ఇరవయ్యేసి మందిని! నలభయ్యేసి మందిని! రక్షణ కోసం ఎక్కడో ఒకే చోట, అక్కడ ఏమీ జరగదని నమ్మకంతో చేరిన వారిని! బృందాలకు బృందాలనే అక్కడే బంధించి, బైటి నించి తలుపులు మూసి, పెట్రోలో, కిరసనాయిలో గుమ్మరించి, పాకలకు నిప్పులు పెట్టేసి సజీవ దహనాలు చెయ్యడం కనపడుతోంటే, "వారిని ఎవ్వరూ చంపలేదని" అర్థమా? చంపడాలు జరిగిపోతే, ఆ దుర్మార్గులకు శిక్ష లేవీ? ఫలానా వాళ్ళే చంపారని సాక్ష్యాలు లేవా? చిన్న కోర్టులూ, పెద్ద కోర్టులూ, అన్ని న్యాయ స్థానాలూ చెప్పిన న్యాయాలు అవే! సాక్ష్యాలు లేవు అని! ఈ రచయిత్రి 1968 నించీ ఈ నాటి వరకూ దళితులపై జరిగిన హత్యల్ని చూపించింది. హత్యలకు గురి అయిన నిరపరాధులందరూ దళిత శ్రామికులు! వారిలో ఒకరిద్దరైనా దళితులు కాని వారు కూడా వున్నారేమో వివరాలు లేవు!

రచయిత్రి మీనా, కోర్టుల మీద చూపిన ఆగ్రహం న్యాయమైనదే. పుస్తక ప్రచురణ కర్తలైన "మాతృక" మాస పత్రిక వారు, ఈ పుస్తక రచయిత్రి దళితుల నర మేధం పట్ల కోర్టు తీర్పులపై చేసిన విమర్శకి "ధర్మాగ్రహం" అని పేరు పెట్టడం కూడా ధర్మంగానే వుంది.

కానీ, ఆ పుస్తకం అంతా చదివి, దళిత శ్రామికుల నర మేధాల్ని కేవలం "జాలి"తోనో, "సానుభూతి" తోనో, చూడడం గాక, అసలు వాస్తవం కోసం చూస్తే, ఆ పుస్తక రచయిత్రి కేవలం ఆగ్రహం చూపిందే గానీ, ఆ అమాయక శ్రామిక ప్రజలకు సరైన దారి చూపలేదు - అని తెలుస్తుంది.

దళిత శ్రామికుల హత్యలు, ఆంధ్ర ప్రదేశ్ - మహారాష్ట్ర - బీహార్ - తమిళనాడు - రాజస్తాన్ - వగైరా

# 9. 'స్త్రీ స్వేచ్ఛ' అంటే?

వేల వేల సంవత్సరాల నించీ సమాజంలో మంచి చెడ్డలూ, తప్పొప్పులూ ఉంటూనే ఉన్నాయి. 'మంచి' శాశ్వితంగా నిలబడుతుంది. చెడ్డే, తప్పే, రక రకాలుగా మారుతుంది. తప్పుల్లో మార్పులూ, సంస్కరణలూ కూడా జరుగుతూ వున్నాయి. ఈ విషయాల్ని రచనల్లో తేలిగ్గా చూడగలం. అవి మత కథలైనా, నాస్తిక గ్రంథాలైనా, తాత్విక గ్రంథాలైనా, సాంఘిక రచనలైనా.

సమాజం నిండా తప్పొప్పులు ఈ నాటికీ వున్నాయి.

సాహిత్యాన్ని మాత్రమే తీసుకుంటే, రచయితలు ఏయే రకాలుగా ఉంటారు?

**(1)** సమాజం అద్భుతంగా వుంది - అని భావిస్తారు. 'తప్పు'ని చూడలేరు. తప్పు కూడా ఒప్పే. అది అలాగే కొనసాగాలి. ఇంకా అదే అభివృద్ధి చెందాలి కూడా! - ఇది ఒక అవగాహన!

**(2)** 'తప్పు'ని చూడగలగడం! దాన్ని తీసి వేసే ప్రయత్నం!

**(3)** 'తప్పు'ని తెలుసుకోగలరు. బాధితుల మీద నిర్మలమైన కరుణ చూపుతారు. తప్పుని సంస్కరించలేరు.

**(4)** 'తప్పు' తెలుస్తుంది. సంస్కరించే ఉత్సాహం, ఉద్రేకం, వుంటాయి. ఒక తప్పుని ఇంకో తప్పులోకి మారుస్తారు.

**(5)** 'తప్పు'ని పూర్తిగా నిర్మూలించగల మార్గం తెలుస్తుంది. ఇది, కేవలం సంస్కరణ కాదు. విప్లవమే! ఇక ఆ తప్పు ఉండదు.

సమాజంలో లక్ష తప్పులు సాగుతూనే వున్నాయి. కొన్నిటిని విడి విడిగా సంస్కరించడం సాధ్యం. కొన్నిటికి పైపై దిద్దుళ్ళతో సంస్కరణలు అసాధ్యం.

మన చుట్టూ వున్న రచనల్లో కనపడే "స్త్రీ స్వేచ్ఛ" గురించి, ఆ రచయితల భావాలు ఎలా వున్నాయో క్లుప్తంగా చూడవచ్చు.

**వీరేశలింగం** గారు, "బాల వితంతువు" అనేది తప్పు అని గ్రహించగలిగారు. దాని సంస్కరణ ప్రారంభించారు. దాన్ని వ్యతిరేకించిన మూర్ఖులూ వున్నారు. అయినా ఆ సంస్కరణ, ఆ తప్పుని తిరస్కరించగలిగింది.

**గురజాడ,** "వృద్ధుడితో బాలిక సంబంధం తప్పు" అని గ్రహించారు. దాన్ని సంస్కరించే ప్రయత్నం రచన ద్వారా చేశారు.

ఉన్నవ **లక్ష్మీనారాయణ,** తన 'మాలపల్లి'లో, కులాల పట్ల కొన్ని మంచి విషయాలు రాసి వుండవచ్చు. కానీ 'స్త్రీ స్వేచ్ఛ" అనేది పెద్ద

# 10. ఆటలా ఇవి? ధన రాసుల చౌర్యాలు గానీ!

**ఆట!** ఆట, బాల్యాన్ని కళ్ళ ముందు నిలిపే మనోహరమైన మాట! ఆట, బాల్యానికి ఆనం దాన్నీ, ఆరోగ్యాన్నీ, సమకూర్చే ఆహ్లాదకరమైన మాట!

ఇప్పుడు, ఆ మాటే వినపడు తోందా? - లేదు. ఇప్పటి ఆట చుట్టూ అనేక వింత వింత సంబం ధాలు పెనవేసుకున్నాయి! ఇప్పటి ఆటకి మొదట డబ్బు రాసితో సంబంధం! స్తలాలతో, ఎకరాలతో, సంబంధం! దేశ భక్తితో సంబంధం! ఓట్ల రాజకీయాలతో సంబంధం! పొగడ్తల భజనలతో సంబంధం! ఓడి నందుకే ఎక్కువ డబ్బు దొరికితే ఓటమిని ఇష్టపడడాలతో సంబంధం! ఊరేగింపులతో సంబంధం! చిట్ట చివరికి, సన్మానాల చుట్టూ ప్రజలు మూగడాలతో సంబంధం! ప్రజా బాహుళ్యపు ఆమోదాలతో సంబంధం! ఆటగాళ్ళ టీచర్లని ధన రాసుల్లో ముంచేసే సంబంధం! - ఇన్ని తప్పుడు సంబంధాలతో విరాజిల్లే ఆట, ఇంకా "ఆట"గా బ్రతికి వుండగలదా? - లేదు. ఆ వెనకటి కాలపు నిర్మలమైన ఆట చచ్చింది! అది అంతరించింది!

"ఆట"కీ, "డబ్బు"కీ, జట్టు కలి సిందంటే; "ఆట" లక్ష్యం, డబ్బుని నొల్లుకోవడం అయిందంటే, ఆ ఆట, ఉన్మాదాల వ్యాపారం అయి పోయినట్టే! "ఆట" పేరుతో, ఆట స్తలం, ఆడ దాని అంగాంగాల ప్రదర్శన అయిందంటే; ఆడ దాని చంకల్నీ, తొడల్నీ, రొమ్ముల్నీ, విచ్చల విడిగా - బట్ట బయలుగా ప్రదర్శించే రంగస్తలం అయిందంటే; ఆడది, అలాగే దేహాన్ని విప్పడం, ఆటల నిబంధన అయితే, అది ఇంకా ఆటా? తల్లిదండ్రులు, కొడు కుల్ని అయినా, కూతుళ్ళని అయినా, గుడ్డలన్నీ విప్పి రెండు రిబ్బన్ను ముక్కలు చుట్టి చూప రుల ముందు నిలబెట్టడాన్ని చూడ గలరంటే, వాళ్ళు సంస్కారా లెరిగిన తల్లిదండ్రులా? ఆ ఆటగాళ్ళు, సంస్కారాలతో పెరిగే, నడిచే ముద్దు బిడ్డలా?

ఆటల్లో, మొగాడికి దుస్తులు ఒంటి నిండా విరాజిల్లడం కూడా చూసే ఆటగత్తెలే, తమ అంగాల అందాల ప్రదర్శనలతో, ఆటల

# 11. అందాల కోసం మాస్ హిస్టీరియా!

**"హిస్టీరియా"** అంటే తెలుసా? - అణుచుకోలేని వెర్రి మొర్రి లక్షణాల జబ్బు! వెర్రి నవ్వులూ, వెర్రి గంతులూ, వెర్రి వాగుళ్ళూ - అలా ఏ వెర్రి చేష్ట అయినా కావచ్చు; అదే ఆ జబ్బు! అది, ఒక్క మనిషిలోనే వుంటే, అది ఆ శరీరానికి ఎంతో కొంత జబ్బే!

కానీ, "మాస్ హిస్టీరియా" అంటే, జనాల్లో అందరికీ పట్టే అవే లక్షణాలు! తుక్కు తుక్కు సినిమాలు చూడాలని జనం వెర్రెత్తి పోతూ, మందలు మందలుగా, కుప్ప తెప్పలుగా పోతారే, అదీ మాస్ హిస్టీరియాయే!

శరీరాలు ఎంత ఆరోగ్యంగా వున్నా, కొందరు మనుషులు తీవ్రమైన ఉద్రేకాలతో ప్రవర్తిస్తారు. జనాల గుంపు అంతా, వేలం వెర్రిగా, ఉన్మాదంగా, ప్రవర్తిస్తోంటే, అది నిజమైన జబ్బు కాదు. ఒకళ్ళని ఒకళ్ళు అనుకరించడమే అది. ఈ లక్షణం ప్రధానంగా జంతువుల్లో వుంటుంది. ఒక గొర్రె ఎటు నడిస్తే, గొర్రెల మంద అంతా అటే నడుస్తుంది. అది, ఆ మందకి, "ఒకే చోట వుండాలి" అనే రక్షణ సూత్రం.

మనుషుల మంద అంతా ఒకే రకంగా, గెంతడం, అరవడం, నవ్వడం, అలా వేలం వెర్రిగా చెయ్యడం - రక్షణల కోసం కాదు. ఆరోగ్యంగా వున్న వాళ్ళు కూడా స్వంత ఆలోచనలు లేకుండా ఎదటి వాళ్ళని అనుకరిస్తారు. మంచి చెడ్డలు గుర్తు వుండవు. ఎదటి వాళ్ళు గంతు లేస్తే, మనమూ గంతులెయ్యాలి. ఎదటి వాళ్ళు చప్పట్లు కొడుతోంటే, మనమూ కొట్టాలి. అక్కడ ఆ ప్రవర్తన, ఆలోచించడం కాదు. అది, ఉద్రేకపు అనుకరణ! "ఎందుకిలా చేస్తున్నాం?" అనే ప్రశ్న వుండదు.

ఇప్పుడు అదే మాస్ హిస్టీరియా, చాలా మంది ఆడ వాళ్ళని పట్టేసింది! "అందం" హిస్టీరియా! "అందాల" కోసం! "అందాల" కోసం! "అందాల" కోసం! ఎదటి ఆడ వాళ్ళు చేసేదే మనం కూడా చెయ్యాలి. ఆ చేసేది ఏమిటి? - ఒంటి మీద గుడ్డలన్నీ విప్పెయ్యాలి! చంకలూ, రొమ్ములూ, బొడ్డూ, పొత్తి కడుపూ, తొడలూ, గజ్జలూ - అన్నీ బైట పెట్టెయ్యాలి! - ఇది ఒక ప్రదర్శన!

ఇక రెండోది, జుట్టు విరబోసెయ్యడం! జుట్టుని ఎంత

# 12. యుద్ధాలు, తమ దేశ ప్రభుత్వం మీదే చెయ్యాలి!

భారత్‌కీ, పాకిస్తాన్‌కీ, ప్రస్తుతం సాగుతోన్న యుద్ధ వాతావరణం గురించి ఏదైనా చెప్పమంటారు. ఈ యుద్ధాలు ఇప్పుడు కొత్తవా? ఈ వాతావరణం, ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య మాత్రమేనా? "యుద్ధాలు" అన్నా, "యుద్ధ వాతావరణాలు" అన్నా, పేలేవి తుపాకులే, బాంబులే. అవే లేకపోతే, ఈ వాతావరణాలే ఈ స్థాయిలో వుండవు. యుద్ధాల వల్ల లాభపడేది, ఇరు దేశాల్లోనూ, మారణాయుధాల వ్యాపారులూ, వాళ్ళ దగ్గిర ఆయుధాలు కొని కమిషన్లు తినే రెండు దేశాల ప్రభుత్వాలూనూ.

రెండు దేశాల మధ్యా యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తే, దేశంలో వున్న సమస్యల నించీ జనాల దృష్టిని మళ్ళించ డానికి, రెండు ప్రభుత్వాలకీ రాజకీయంగా ప్రయోజనాలు కలుగుతాయి. "మన ప్రభుత్వాలు, ఎంత దేశ భక్తితో ప్రవర్తిస్తున్నాయో" అని ప్రజలు అమాయకంగా నమ్మేస్తారు.

కానీ, నిజంగా నాశనం అయ్యేది, ఆ ప్రజలే. రెండు దేశాల్లోనూ సైనికులుగా పనిచేసే వాళ్ళంతా పేద కుటుంబాల వాళ్ళే. వాళ్ళు కనీసంగా వచ్చే జీతాలతో బ్రతకడానికే ఆ ఉద్యోగాల్లో చేరతారు. సైనిక వుద్యోగం అంటే, చావడానికి సిద్ధంగా బతికే వుద్యోగం.

ఈ దేశపు సైనికుల్ని ఆ దేశం చంపితే, ఈ దేశపు పత్రికల్లో ఈ దేశపు సైనికులు "అమర జవాన్లు" అవుతారు. ఈ దేశం వాళ్ళు, ఆ దేశపు సైనికుల్ని చంపితే, అది, ఆ దేశపు దుండగులకు తగిన శిక్ష!

"భారత్" అవనీ, "పాకిస్తాన్" అవనీ, ఎటు మాట్లాడా లన్నా, ఎవరి దగ్గిర న్యాయం వుంది? రెండు దేశాలూ, స్వంత ప్రజల్ని సైనికులుగా మార్చి, వారిని చావడానికి సిద్ధం చేసేవే!

# 16. తెలుగు "అక్షర మాల" ని కొంత సంస్కరించుకోవాలి!

తెలుగు "అక్షర మాల" లో, అచ్చుల్లోనూ, హల్లుల్లోనూ కూడా, అనవసరపు అక్షరాలు కొన్ని ఉన్నాయి. ఇంకా సరిగా చెప్పు కుంటే, వాటిని, "తర్కం లేని అక్షరాలు" అని కూడా అనవచ్చు.

"అక్షర మాల" ని సంస్కరించా లంటే, అందులో వున్న అచ్చుల్నీ, హల్లుల్నీ, ఎలా వున్నాయో, మొదట చూడాలి.

**1."అచ్చుల్ని"** మొదట చూద్దాం. వాటిని రాసి విద్యార్థులకు చూపించే పద్ధతి, ఎలా వుండాలి? అక్షరాల శబ్దాల జతలు పిల్లలకి చక్కగా అర్థం అయ్యేటట్టు వుండాలి. కానీ, దారానికి పూసలు గుచ్చినట్టు, అక్షరాలన్నిటినీ, వాటి మధ్య ఖాళీలు లేకుండా ఒకే వరసగా పెట్టేస్తారు.

ఒకటో తరగతి తెలుగు వాచకంలో, అచ్చుల వరస అంతా కిక్కిరిసిపోయి, ఇలా పెడతారు:

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ లు లూ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

ఈ అక్షరాల్ని చూస్తే పిల్లలకి ఏం అర్థం అవుతుంది? అప్పుడే బడికి వచ్చి, జడుస్తూ చదువు ప్రారంభించిన అమాయకులు వాళ్ళు!

అచ్చు అక్షరాలు, కొన్ని జత లుగా ఉండాలి. ఏ రెండేసి అక్ష రాలు ఒక జతగా వున్నాయో, అలా ఆ జతల్ని విద్యార్థులకు విడి విడిగా చూపించాలి. అలా గాక, ఒకే వరసగా, మొదటి అక్షరం వెంట ఇతర అక్షరాల్ని అంటించి రాస్తే, అక్షరాల జతలు ఎలా అర్థం అవుతాయి?

**"అ ఆ"** లను చూస్తే, ఈ 2 అక్షరాలకూ వున్న శబ్దం ఒకే రకం. రెండూ "అ" శబ్దాలే. మొదటి అక్షరం, పొట్టి శబ్దం. రెండో అక్షరం, పొడుగు శబ్దం. ఈ 2 అక్ష రాలూ కలిసి, ఒక జత. ఇవి, ఒక జంట శబ్దాలు. కాబట్టి, ఈ 2 అక్ష రాల్నీ ఒక "జత" గా వున్నట్టు రాసి చూపించి, పిల్లలకి చెప్పాలి. అలాగే, **"ఇ ఈ"** లు కూడా ఒకే రకం శబ్దాలు గల జత. మొదటిది పొట్టీ, రెండోది పొడుగూ. అలాగే, **"ఉ ఊ"** లు కూడా ఒకే శబ్దాలు గల జత. అలాగే, మిగతావీ.

# 17. బాల సరస్వతీ, లతా! ఆ మధుర కంఠాలు నాకు ప్రియం!

నా చిన్నప్పుడు మా ఇంట్లో గ్రామ ఫోను వుండేది. మా నాన్నకి పాటలు ఇష్టం. ఎప్పుడూ రికార్డులు కొనేవాడు. ఆ రోజుల్లో, ఒక గ్రామ ఫోను రికార్డు, 3 రూపాయల పావలా అని గుర్తు.

మా ఇంట్లో చిన్న ప్రింటింగు ప్రెస్ వుండేది. కులం పత్రిక, 7, 8 పేజీలది నడిపేవాడు నాన్న. అందులో అన్నీ, కులం వాళ్ళ పెళ్ళిళ్ళూ, ప్రయాణాలూ, వంటివే వుండేవి. ఆ పత్రికలో నేను, "రాజ కుమార్తెను రాక్షసుడు ఎత్తుకు పోయిన" కథలు రాసేదాన్ని. మా నాన్న అవి అడిగి పత్రికలో వేసే వాడు. అప్పుడు నేను పదేళ్ళ దాన్ని. ఆ కులం పత్రిక, ఆ కులం వాళ్ళ ఇళ్ళకి మాత్రమే వెళ్ళేది.

నాన్న, అప్పుడప్పుడూ కులం వాళ్ళ ఇళ్ళకే తిరిగి ఆ పత్రిక కోసం చందాలు తీసుకునే వాడను కుంటా. ఆ వివరాలేవీ మాకు తెలీవు.

ఒక సారి ఏదో వూళ్ళో ఒక జమీందారు ఇంటికి వెళ్ళాననీ, అక్కడ ఎవరో తనకి ఒక గ్రామ ఫోన్ రికార్డు ఇచ్చారనీ, తీసు కొచ్చాడు. అది, కొన్నది కాదు. ఆ రికార్డుని గ్రామ్ ఫోన్‌లో వేస్తే, **"ఆ తోటలో నొకటీ"** పాట వచ్చింది. అది **బాల సరస్వతి** పాట అని రికార్డు మీద వుంది. రెండో పక్క కూడా ఆవిడిదో, రాజేశ్వర్రావుదో వుంది. గుర్తు లేదు.

అప్పటి నించీ "ఆ తోటలో నొకటీ" పాటా, ఆ కంఠమూ, అల వాటయ్యాయి ఇష్టంగా. తర్వాత కాలంలో బాల సరస్వతీ, రాజేశ్వ ర్రావూ కలిసి పాడిన **"రావే రావే కోయిలా! రాగము పాడవె కోయిలా!"** పాటా; **"తుమ్మెదా ఒక సారీ, మోమెత్తి చూడమనీ"** పాటా - అలాంటివి రేడియోలో వినడం వుండేది. వినేసి వదిలెయ్యడం కాదు; మరుపు వుండేది కాదు. ఇప్పుడైతే, ఆ పాటలన్నీ టేపుల్లో నా దగ్గిర పెట్టుకున్నాను. ఆ పాటలు, ఆ కాలపు రికార్డుల నించి టేపుల్లోకి ఎక్కించి అమ్మినవి. ఆ టేపులు కొని, ఆ పాటల్ని ఒక వరసలో నేను మళ్ళీ కొత్త టేపుల్లోకి ఎక్కించు కుంటే, సౌండ్ ఎంతో తగ్గి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Marxe+Naa+Teacher**

* * *